KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :73 | మంగళవారం , 11 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## రంగరాజన్‌కు
# సీఎం రేవంత్ రెడ్డి ఫోన్
### దాడి కేసులో ఆరుగురి అరెస్ట్

హైదరాబాద్,10ఫిబ్రవరి (క్రాంతిన్యూస్: చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి ఘటనపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు స్పందించారు. సీఎం స్వయంగా ఫోన్ చేసి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ ఘటన గురించి ఆరా తీసిన సీఎం, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించారు.



2లో

## అనిల్ విజ్‌కు షోకాజ్ నోటీసు



చండీగఢ్: హర్యానా మంత్రి అనిల్ విజ్ పొరుగు రాష్ట్రంలో (న్యూఢిల్లీ) ఎన్నికల ప్రచారంతో బీజేపీ తలమునమునకలై ఉన్న సమయంలో అనిల్ విజ్ బహిరంగ వ్యాఖ్యలు చేసినట్టు ఆ నోటీసులో బదోలి పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలు పార్టీ ఇమేజ్‌కు, ఐక్యతకు దెబ్బతీసేలా ఉన్నాయని, ఈ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని తెలిపారు. దీనిపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని మంత్రిని ఆదేశించారు.

2లో

## తెలంగాణ స్థానిక ఎన్నికల
# రిజర్వేషన్లు ఖరారు!




హైదరాబాద్,10ఫిబ్రవరి (క్రాంతిన్యూస్): తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించిన రిపోర్టు ఖరారైంది. 700 పేజీలతో కూడిన రిపోర్ట్‌ను డెడికేషన్ కమిషన్ చీప్ బూసాని వెంకటేశ్వర్లు సీఎస్ శాంతి కుమారికి అందించారు. ఈ నివేదిక ఆధారంగా గ్రామవార్డు నుంచి జడ్పీ చైర్మన్ దాకా సెగ్మెంట్లవారిగా రిజర్వేషన్లు పంచాయితీ రాజ్ శాఖ అమలు చేయనుంది.

2లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై
# అనర్హత కేసు..
### రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలే
### సుప్రీం కోర్టు ఆగ్రహం



తెలంగాణలో పార్టీ ఫిరాయింపు నేతలపై బీఆర్ఎస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం (ఫిబ్రవరి 10న) విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలిచి.. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది.

2లో


## దుర్యోధనుడిలా
# రేవంత్ అరాచకాలు
### : కేటీఆర్



కౌరవరాజు దుర్యోధనుడిలా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారన్నారు. సంవత్సర కాలంగా లగచర్ల, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుందని.. 14 నెలల పదవీకాలంలో రైతులు, మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్‌రెడ్డి ఏ ఒక్క పని కూడా చేయలేదని మండిపడ్డారు. లగచర్ల భూములు తొండలు గుడ్లు పెట్టనవి అని రేవంత్ అబద్ధాలు చెప్పిండని.. ఎక్కడ చూసిన పచ్చని పంటపొలాలు ఉన్నాయని తెలిపారు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారని.. అలాంటి వాళ్లు ఢిల్లీకి వెళ్లి న్యాయం కోసం అడిగేంత దుర్మార్గంగా రేవంత్ వ్యవహరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎకరానికి రూ.70 లక్షలు విలువ చేసే భూములను రూ.10 లక్షలకే గుంజుకోవాలని చూశారని.. ఎదురు తిరిగిన రైతులపై అక్రమంగా కేసులు బనాయించారని మండిపడ్డారు.

2లో

## పబ్లిక్ హాలిడే ప్రకటించిన ఎల్జీ



సంత్ గురు రవిదాస్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 12వ తేదీని పబ్లిక్ హాలిడేగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సోమవారంనాడు ప్రకటించారు. గతంలో రవిదాస్ జయంతిని ఢిల్లీలో 'రిస్ట్రిక్టెడ్ హాలిడే'గా పాటించేవారు. ఆ ప్రకారం ఉద్యోగులు ఐచ్ఛికంగా పనిచేయడం కానీ, సెలవు తీసుకోవడం కానీ జరిగేది.

2లో

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్..
- 3 రోజుల్లోనే పోస్టింగ్..
- 1382 పోస్టులు భర్తీ..!



ఏళ్ల తరబడి నియామకాల కోసం ఎదురుచూస్తున్న 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఎగిరిగంతేసే శుభవార్త వినిపించింది. మూడు రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని పాఠశాల విద్యా కమిషన్ తెలిపింది. అయితే.. 2008 డీఎస్సీకి సంబంధించి 1382 పోస్టుల భర్తీ వ్యవహారంపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ తిరుమల దేవితో కూడిన హైకోర్టు ధర్మాసనం సోమవారం (ఫిబ్రవరి 10న) రోజున విచారణ చేపట్టింది.

2లో


## హైదరాబాద్‌లో
# తగ్గిన భూగర్భ జలాలు..
### ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పవా..?



సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడుతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉంటుంది. ఆసారి కూడా సమ్మర్‌లో నేటి కష్టాలు తప్పేలా లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయి.

2లో

## ఇందిరమ్మ ఇండ్లకు
# ఉచిత ఇసుక..
### సీఎం రేవంత్ కీలక నిర్ణయం




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

బ్లాక్ మార్కెట్ ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు ఇసుక రీచ్ ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని.. అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సీఎం తేల్చి చెప్పారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. జిల్లాలవారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు.

2లో

## నేటిమాట

మనిషి కొంతకాలం పాటు కాలాన్ని వృధా చేస్తే, ఆ తర్వాత అంతవరకూ వృధా అయిన కాలమే ఆ మనిషి జీవితాన్ని అన్ని విధాలుగా నష్టపరుస్తుంది.



\- షేక్స్పియర్

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి..
# వీడియోలున్నా ప్రభుత్వం ఏం చేస్తోంది?
### : కేటీఆర్



హైదరాబాద్ శివారు చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. మూడ్రోజుల క్రితం దాడి జరగ్గా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాడి విషయంపై రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. దాడి జరిగి రెండ్రోజులవుతన్నా ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమన్నారు.

వీడియోలున్నా.. ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. హిందూ ధర్మ పరిరక్షకులు కూడా నోరు మెదపకపోవటం శోచనీయమని ట్వీట్ చేశారు. 'చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడు, గొప్ప పండితుడు శ్రీ రంగరాజన్ గారిపై రెండు రోజుల క్రితం ముష్కరులు దాడి చేశారు. ఈ పిరికిపంద చర్యపై హిందూ మత పరిరక్షకుల నుంచి ఒక్క మాట కూడా లేదు. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నాయి. రెండు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం ఏమైనా చేసిందా? హెూం మంత్రి.. ముఖ్యమంత్రి ఎక్కడా..?' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

2లో

# రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ - దాడి కేసులో ఆరుగురి అరెస్ట్

## ఒకటి రెండు రోజుల్లో అందర్నీ అరెస్టు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనలో ఉన్న 26 మందిలో ఐదుగురిని రిమాండ్‌కి పంపినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో అందరిని అరెస్టు చేస్తామని, సీఎం ఆదేశాలతో ఇక్కడికి వచ్చి రంగరాజన్‌కి ధైర్యం చెప్పినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున అర్చకులు రంగరాజన్‌కి అన్నివిధాలా అండగా ఉంటామని, దాడులు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్

రంగరాజన్‌పై దాడి కేసులో ఇప్పటి వరకు ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి సహా మిగతా ఐదుగురుని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వీర రాఘవరెడ్డి మణికొండలో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరం.

ఈ కేసులో అరెస్ట్ చేసిన ఆరుగురిని రిమాండ్‌కు పంపామని డీసీపీ తెలిపారు. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారన్నారు. 2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను ప్రారంభించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నాడు. రామరాజ్యంలో చేరితే రూ. 20వేలు జీతం ఇస్తామని చెప్పాడని డీసీపీ వివరించారు.

సెప్టెంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు రామరాజ్యంలో చేరేవారికి 20 వేల జీతం ఇస్తానని వీర రాఘవరెడ్డి ప్రచారం చేశాడని తెలిపారు. ఈ ప్రచారానికి స్పందించిన సుమారు 25 మంది ఏపీలోని తణుకులో అతన్ని కలిశారని, అక్కడ నాలుగు రోజులు ఉన్న అనంతరం కోటప్ప కొండకు వెళ్లినట్లు చెప్పారు. అక్కడ ఒక్కొక్కరికి రూ.2 వేలు ఇచ్చి యూనిఫామ్ కుట్టించుకోమని వీరరాఘవ్ రెడ్డి వారితో చెప్పినట్లు వివరించారు. యూనిఫామ్ సిద్ధమయ్యాక ఈనెల 6న హైదరాబాద్‌లోని యాప్రాల్‌లో ఓ ఇంట్లో అందరూ కలిసి రామరాజ్యం బ్యానర్‌తో ఫోటోలు వీడియోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారని తెలిపారు.

ఈ నెల 7న వీరంతా కలిసి మూడు వాహనాల్లో చిలుకూరుకు నల్ల దుస్తుల్లో వచ్చారని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించి తమకు ఆర్థికంగా సాయం చేయాలని రంగరాజన్‌ను డిమాండ్ చేయగా, ఆయన డిమాండ్లకు అంగీకరించలేదని, అందుకే దాడి చేసినట్లు డీసీపీ తెలిపారు.

## ఖండించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మరోవైపు చిలుకూరి బాలాజీ ఆలయ పూజారిపై జరిగిన దాడిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై దాడి అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించాలన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలన్నారు.

## దురదృష్టకరమన్న పవన్ కల్యాణ్

అర్చకులు రంగరాజన్‌పై దాడి జరిగిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనైనట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనను దురదృష్టకరమన్న పవన్ ఈ చర్యను ఖండించారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై జరిగింది కాకుండా ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలన్నారు.

## వ్యక్తిపై దాడిగా చూడొద్దు

ఇది రంగరాజన్‌పై వ్యక్తిగతంగా జరిగిన దాడిగా చూడకూడదని, అర్చక, దేవాలయ వ్యవస్థలు, మొత్తం హిందూ సమాజంపై దాడిగా చూడాలని పేర్కొంది. ధర్మం ముసుగులో స్వార్థపూరితంగా వ్యవహరించేవారు చేసిన పనంటూ, ఇటువంటి సంఘ విద్రోహుల్ని పట్టుకొని చట్ట ప్రకారం విచారించాల్సిందే అని తెలిపింది.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక..

## సీఎం రేవంత్ కీలక నిర్ణయం



హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యత హైడ్రాకు సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారు. ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులకు సూచించారు. ప్రతీ ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత అధికారులను ఆదేశించారు. ప్రాంతాల వారీగా సమీప ఇసుక రీచ్ ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా సిస్టం ఉండాలని పేర్కొన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం జరిగేలా చూడాలని అన్నారు. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలిని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఆన్ లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులను సీఎం ఉన్నత అధికారులకు సూచించారు. ఆఫీస్ టైమింగ్స్ లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలని అని అన్నారు. అక్రమరవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదన్నారు. అక్రమాల విషయంలో ఎంతటి వారు ఉన్నా.. ఎవ్వరిని అయినా ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానన్న చెప్పారు. పారదర్శకంగా అక్రమాలకు తావులేకుండా పర్మినెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలని సీఎం తెలిపారు.

# హైదరాబాద్‌లో తగ్గిన భూగర్భ జలాలు..

మొదటి పేజీ తరువాయి

గ్రేటర్ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరులశాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా.. మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి నగరంలో సగటున 9.46 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శివారు ప్రాంతాల్లో మాత్రం భూగర్భ జలాలు పెరిగాయి. మెయిన్ సిటీలో మాత్రం గణనీయంగా తగ్గాయి. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. రికార్డు స్థాయిలో కూకట్‌పల్లి ప్రాంతంలో 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ఆ తర్వాత స్థానంలో 24.71 మీటర్ల లోతుతో మల్కాజిగిరి రెండో స్థానంలో ఉంది. 20.08 మీటర్లతో ఎస్సార్ నగర్ మూడో స్థానంలో ఉంది. ఈ ప్రాంతాలతో పాటుగా.. ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లలో పదిమీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే ఇంత లోతున భూగర్భ జలాలు ఉంటే.. ఎండలు ముదిరితే మరింత లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణలు అంటున్నారు. వీటిని బట్టి ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పేలా కనిపించటం లేదని చెబుతున్నారు.

# తెలంగాణ స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు!

## రాష్ట్రాన్ని ఓ యూనిట్‌గా..

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ నివేదికను సీఎస్ శాంతకుమారీ బీసీ సంక్షేమ శాఖకు పంపనున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. గ్రామం ఒక యూనిట్‌గా వార్డు సభ్యుల రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకోనున్నారు. మండలం ఒక యూనిట్‌గా ఎంపీటీసీల రిజర్వేషన్లు వర్తిస్తాయి. జిల్లా ఒక యూనిట్‌గా జడ్పీటీసీల రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. రాష్ట్రాన్ని ఓ యూనిట్‌గా తీసుకుని జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ ను పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేయనుంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయించిన సమగ్ర కుల గణనపై ఒకవైపు ప్రతిపక్షాలు, బీసీ కుల సంఘాలు ఆందోళన చేస్తున్న సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు కీలక సూచన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాదు స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. గురువారం హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని స్పష్టం చేశారు.



# 2008 డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్..

అభ్యర్థులు ఏళ్ల తరబడి నియామకాల కోసం ఎదురు చూస్తున్నారని.. కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా కూడా అమలు చేయరా అంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహా రెడ్డిని హైకోర్టు ప్రశ్నించింది. మనుషులన్నప్పుడు చిన్నచిన్న తప్పులు జరుగుతుంటాయని.. కానీ వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కోర్టు దిక్కరణ కింద మీకు వ్యతిరేకంగా ఏదైనా వ్యాఖ్య రాస్తే ఉన్నత పదవుల్లో ఉన్న మీ భవిష్యత్తుకు ఇబ్బంది ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డీఎస్సీ 2008కి సంబంధించి 1382 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకున్నామని.. నియామకం చేపట్టే క్రమంలోనే ధర్మాసనం జోక్యం చేసుకుందని తెలిపారు. అయితే.. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని.. అలా కాని పక్షంలో అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని ఉత్తర్వులు ఇచ్చినట్టు ధర్మాసనం గుర్తుచేసింది. ఉత్తర్వులు అమలు చేయనప్పుడు ఉన్నతాధికారులు ఎందుకు హాజరుకాలేదని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించింది. దీంతో.. కాస్త సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో హైకోర్టు అనుమతించింది.

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహా రెడ్డి ధర్మాసనం ముందు హాజరై ఎన్నికల కమిషన్ అనుమతి మంజూరు చేసిందని.. నియామక ప్రక్రియ చేపట్టామని విన్నవించారు. మూడు రోజుల్లో నియమాక ప్రక్రియ పూర్తి చేస్తామని ధర్మాసనానికి స్పష్టం చేశారు. దీంతో.. ధర్మాసనం స్పందిస్తూ కోర్టు ఉత్తర్వులను గౌరవించాలని మరోసారి సూచించింది. ఏవేవో కారణాలతో నియమాకాలు జరగకపోవడంతో ఏళ్ల తరబడి వాళ్లు ఎదురుచూస్తున్నారంటూ ఉత్తర్వుల అమలు కోసం తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## ఇంతకూ ఏం జరిగిందంటే..?

2008లో 30 వేల ఎస్జీటీ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయ్యింది. అయితే.. ఇందులో డీఎడ్ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించడంతో అసలు వివాదం మొదలైంది. 2008లో నోటిఫికేషన్ ప్రకారం డీఎడ్ అభ్యర్థులతో భర్తీ కాగా.. మిగిలిన 2367 పోస్టులకు అర్హత సాధించిన బీఎడ్ అభ్యర్థులను ఏపీలో లాగా కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని హైకోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఆదేశాలు జారీ చేసింది. 2367 మందికి గానూ 1382 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలకు ఆసక్తి చూపినట్టు తెలిపారు. ఇక.. ఇదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి రావడంతో నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు కొంత గడువు కావాలని హైకోర్టును ప్రభుత్వం కోరింది. అయితే.. కోర్టు ఉత్తర్వుల అమలుకు ఎన్నికల నియమావళి అడ్డంకి కాదని వాటిని అమలు చేయాల్సిందేనంటూ గత వారం తేల్చి చెప్పడంతో.. విచారణకు హాజరైన విద్యాశాఖ కమిషనర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

# అనిల్ విజ్‌కు బీజేపీ షోకాజ్ నోటీసు

## అనిల్ విజ్ ఏమన్నారు?


మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ గత ఎన్నికల్లో తనను అంబాలా కంటోన్మెంట్ సీటులో ఓడించేందుకు కుట్ర పన్నారని అనిల్ విజ్ ఇటీవల ఆరోపించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి చిత్ర సార్వరపై అనిల్ విజ్ 7 వేల ఆధిక్యంతో ఆ ఎన్నికల్లో గెలిచారు. దీంతో వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన క్రెడిట్‌ను అనిల్ విజ్ నిలబెట్టుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి సన్నిహితుడికి చెందిన కొందరు కార్యకర్తలు చిత్ర సార్వర్‌తో కనిపించారని, దీనిని బట్టే ముఖ్యమంత్రి సైనీ తనను ఓడించేందుకు ప్రయత్నించారనే విషయం స్పష్టమవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా అనిల్ విజ్ విడుదల చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అనంతరం కూడా అనిల్ విజ్ సీఎం పోస్ట్‌ను క్లెయిమ్ చేసుకున్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన తనకు ముఖ్యమంత్రయ్యే అర్హత ఉందన్నారు. చిక్కుల్లో పడినట్టు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనిపై బహిరంగ వ్యాఖ్యలు చేసినందుకు వివరణ కోరుతూ ఆయనకు బీజేపీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. హర్యానా బీజేపీ అధ్యక్షుడు మోహన్ లాల్ బదోలి ఈ నోటీసులు పంపారు.

# పబ్లిక్ హాలిడే ప్రకటించిన ఎల్జీ

మొదటి పేజీ తరువాయి

కాగా, ఫిబ్రవరి 12వ తేదీని పబ్లిక్ హాలిడేగా లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటించడంతో ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు ఆరోజు మూతపడతాయి. ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన రోజుగా గురు రవిదాస్ అనుచరులు ఆయన జయంతిని ఏటా జరుపుతుంటారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో 1377 సి ఈ ప్రాంతంలో జన్మించిన రవిదాస్ భక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారు. సాధువుగా, కవిగా పలు సామాజిక సంస్కరణలు చేపట్టారు. కుల, లింగ ఆధారిత సామాజిక అడ్డంకులు తొలగించేందుకు పాటుపడ్డారు. రవిదాస్ భక్తి శ్లోకాలు సిక్కుల పవిత్ర గ్రంథమైన గురుగ్రంథ్ సాహిబ్‌లో కూడా కనిపిస్తాయి. మీరాబాయికి ఆధ్యాత్మిక గురువుగా కూడా ఆయనను చెబుతారు. గురు రవిదాస్ జయంతి సందర్భంగా ఆయన అనుచరులు హారతులు, నగర సంకీర్తనలు జరుపుతారు. నదుల్లో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు.



[To be published in Delhi Gazette Part-IV (Extra-ordinary)]
GOVERNMENT OF NATIONAL CAPITAL TERRITORY OF DELHI
GENERAL ADMINISTRATION DEPARTMENT
(CO-ORDINATION BRANCH)
DELHI SECRETARIAT, I. P. ESTATE, NEW DELHI - 110 002

No.F.53/735/GAD/CN/2025/165-206 Dated: 10.02.2025

NOTIFICATION

The Lt. Governor of National Capital Territory of Delhi is pleased to declare Wednesday, the 12th February, 2025 as a Holiday in all Government Offices, Autonomous Bodies & Public Undertakings, under the Government of National Capital Territory of Delhi, on account of Guru Ravidas Jayanti.

The Restricted Holiday on the occasion of Guru Ravidas Jayanti earlier declared vide Notification No. F.53/689/GAD/CN/2024-25/2018-2064 dated 13/11/2024 stands cancelled.

By order and in the name of the Lieutenant Governor of the National Capital Territory of Delhi
(PRADEEP TAYAL)
JOINT SECRETARY (GAD)

No.F.53/735/GAD/CN/2025/165-206 Dated: 10.02.2025

Copy forwarded for information and necessary action to:-

1. Pr. Secretary to Lieutenant Governor, Raj Niwas, Delhi.
2. Addl. Secretary to Chief Minister, Govt. of NCT of Delhi, Delhi Secretariat, New Delhi.
3. Secretary to Speaker, Legislative Assembly of Delhi, Delhi.
4. Secretaries to Council of Ministers, GNCT of Delhi, Delhi Secretariat, New Delhi
5. Secretary, Ministry of Home Affairs, Government of India, North Block, New Delhi.
6. Secretary, Department of Economic Affairs, Ministry of Finance, GoI, New Delhi.
7. OSD to Chief Secretary, Govt. of NCT of Delhi, Delhi Secretariat, New Delhi.
8. Commissioner, Municipal Corporation of Delhi, Delhi.
9. Chief Secretaries to all State Governments/U.T. Administration.
10. All Addl. Chief Secretaries/Pr. Secretaries/Secretaries/HoDs, GNCT of Delhi, Delhi.
11. Registrar, High Court of Delhi, New Delhi.
12. Commissioner, Delhi State Election Commission, Kashmere Gate, Delhi.
13. Chairman, Delhi Transco Ltd., Shakti Sadan, Kotla Marg, New Delhi.
14. Chairman, DSSSB, Vishwas Nagar, Shahdara, Delhi.
15. MD, DSFC & DC, Ambedkar Bhawan, Institutional Area, Sector-XVI, Rohini, Delhi.
16. MD, Delhi Khadi & Village Industries Board, Nigam Bhawan, Kashmere Gate, Delhi.
17. MD, DTTDC, Govt. of NCT of Delhi, New Delhi.
18. MD, Delhi Transport Corporation, New Delhi.
19. Secretary, NDMC, New Delhi.
20. MD, DSIIDC, Govt. of NCT of Delhi, New Delhi.
21. Vice Chairperson, Delhi Agricultural Marketing Board, GNCT of Delhi, New Delhi

# దుర్యోధనుడిలా రేవంత్ అరాచకాలు : కేటీఆర్

కొడంగల్ ఎమ్మెల్యే పదవికి సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబండతండా, హకీమ్‌పేట్, పోలేపల్లి, పులిచెర్లకుంటతండా రైతులను కేటీఆర్ కలిశారు. అంతకు ముందు కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలం తున్కిమెట్ల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికాయి. రైతు దీక్షలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు తెలంగాణలోని 25శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు.

## ఉప ఎన్నిక వస్తే నరేందర్‌రెడ్డి విజయం ఖాయం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.17,500 బాకీ ఉందన్నారు. ఈ మొత్తం త్వరలోనే చెల్లించేలా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే రేవంత్‌ను ఓడిద్దామని ప్రజలు చూస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందేనన్నారు. ఉప ఎన్నికలు వస్తే తాము ప్రచారం చేయబోమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50వేల ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను రైతు నిరసన దీక్షకు వస్తున్నట్లుగా లేదని.. కొడంగల్‌లో ఉప ఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చునా అన్నట్లుగా ఉందన్నారు. రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు.

## రాజీనామా చేస్తా..

రేవంత్‌రెడ్డి సర్కారు వందశాతం రుణమాఫీ ఏ గ్రామంలోనైనా జరిగిందని రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ అరాచకాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తన మనుషుల కోసం కోట్ల విలువైన భూములను దోచిపెట్టేందుకే లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండడని విమర్శించారు.

## శివంగిలా ఢిల్లీలో జ్యోతి లడాయి..

కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లిండని.. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడన్నారు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసిందని.. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజం ఎదురు చూస్తుందన్నారు. అడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండని.. రేవంత్‌ది రేషం లేని బతుకని.. లంకెబిందెలు ఉన్నాయి అనుకొని అడ్డమైన హామీలు ఇచ్చానని చెప్పుకుంటున్నాడని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేల సాయం చేస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలు ఇస్తామంటున్నందుకు రేవంత్‌రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు.

## రూ.5లక్షల పరిహారం ఇస్తాం..

రుణమాఫీపై తాను గతంలోనే చాలెంజ్ చేశానని.. ఇప్పుడు కొడంగల్ గడ్డపై నుంచి సవాల్ చేస్తున్నానన్నారు. కల్వకుర్తి పక్కనే వెల్దండలో ఉన్న రేవంత్ సొంత భూముల్లో ఫార్మా కంపెనీలు పెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి తోడు బీఆర్ఎస్ ఒక్కో ఎకరానికి రూ.5లక్షల చొప్పున పరిహారం కలిపి ఇస్తుందన్నారు. తెలంగాణ నీ తాత జాగీర్ కాదని.. కేసీఆర్ ఉన్నంత కాలం ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే వాళ్ల పక్షాన కొట్లాడుతామన్నారు. దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతామని.. రూ.4,350 కోట్లతో కొడంగల్‌కు నీళ్లు తెస్తానని చెప్పుకుంటున్నాడని.. ఆ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు.. కావాల్సిన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం ఏమాత్రం కాదన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత కేసు.. రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలే సుప్రీం కోర్టు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని.. ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయిందని గుర్తు చేసిన సుప్రీం కోర్టు.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ ఎమ్మెల్యేల తరపు లాయర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. తనకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని ఎమ్మెల్యేల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి అడిగారు.

ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పులను కోట్ చేస్తూ.. రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని.. ఇప్పుడు ఏకంగా 10 నెలలు గడిచిపోయాయని బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదించారు. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండంటూ ధర్మానసం ముకుల్ రోహిత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని ముకుల్ రోహత్గి తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. కాగా.. ఇప్పటికే ఈ పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్‌పై రోజురోజుకు ఒత్తిడి పెరుగుతోందని.. సుప్రీంకోర్టు జోక్యంతో వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ అనర్హత వేటు పడితే.. తెలంగాణలో ఉపఎన్నికలు వస్తాయని అంచనాలు వేస్తున్నారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి.. వీడియోలున్నా ప్రభుత్వం ఏం చేస్తోంది?: కేటీఆర్

## రామరాజ్యం పేరుతో దాడి..

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఉదయం ఇక్ష్వాకు వంశం వారసులుగా చెప్పుకొంటున్న వీర రాఘవరెడ్డితో పాటు మరో 20 మంది రంగరాజన్ ఇంటికి వెళ్లారు. రామరాజ్యం కోసం ఏర్పాటే తమ లక్ష్యమంటూ వీర రాఘవరెడ్డి ఓ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చిలుకూరు ఆలయ పరిధిలో ఉన్న రంగరాజన్‌ను వారు కలిసి మాట్లాడారు. రామరాజ్య స్థాపనకు సహకరించాలని వీరరాఘవరెడ్డి ప్రతిపాదించాడు. అందుకు రంగరాజన్ తిరస్కరించడంతో అక్కడ వాగ్వాదం చోటుచేసుకుంది. వీరరాఘవరెడ్డితో పాటు వచ్చినవారు ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో రంగరాజన్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కన్నుకు గాయమైంది.

### అర్చకుడు రంగరాజన్‌పై దాడి.. ప్రభుత్వ వైఫల్యమే: మంత్రి కేటీఆర్

దాడి ఘటన అనంతరం వీరరాఘవరెడ్డి సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పోస్టుచేశారు. అనతరం రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న మెయినాబాద్ పోలీసులు.. వీరరాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దాడి ఘటనపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడిని ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య కూడా ఖండించింది. బాధ్యులపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు అర్చక సమాఖ్య అధ్యక్షుడు అగ్నిహోత్రం ఆత్రేయబాబు ప్రకటన విడుదల చేశారు.

# ధర్మారం పట్టణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

**సిఐ ప్రవీణ్ కుమార్.**



ధర్మారం, ఫిబ్రవరి 10 (క్రాంతిన్యూస్ ):ధర్మారం పట్టణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సంఘటితంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలను పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అభినందించారు. సోమవారం నాడు ధర్మారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలతో నిర్వహించిన సమావేశానికి సి ఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని, త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఒక్కో సిసి కెమెరా 100 మందితో సమానమని, దినదినాభివృద్ధి చెందుతున్న ధర్మారం పట్టణ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంచి నిర్ణయం తీసుకున్న ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్, కానిస్టేబుల్ రజనీకాంత్ ను సిఐ అభినందించారు. ఇందుకుగాను ముందుకు వచ్చి సీసీ కెమెరా ల ఏర్పాటు కు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వారం పది రోజుల్లో ధర్మారం పట్టణంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సీఐ చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి నేరాల నియంత్రణలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ స్కూల్ సరికొత్త రికార్డ్

**- 2025 ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మెడల్స్ వెల్లువ**




హైదరాబాద్ ,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్, నాచారం విద్యార్థులు 2వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6-9, 2025 మధ్య విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. నిజి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌ను నిర్వహించింది.

ఈ ఛాంపియన్‌షిప్‌లో 5 దేశాలు, 10 రాష్ట్రాల నుండి ఎందరో క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి, పలు మెడల్స్ గెలుచుకున్నారు. డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు రికార్డు స్థాయిలో మెడల్స్ సాధించి, స్కూల్‌కు గర్వకారణంగా నిలిచారు.

### విజేతలు - స్కూల్‌కు గర్వకారణం

ఈ పోటీల్లో ఏ. సారా గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభను చాటుకుంది. అలాగే పి. అనీషా సిల్వర్ మెడల్ గెలుచుకుంది. వీరితో పాటు మరెంతో మంది విద్యార్థులు కూడా మెడల్స్ సాధించి, స్కూల్‌కు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చారు.

ఈ విద్యార్థులందరికీ మాస్టర్ ఎన్. శివ ప్రసాద్ శిక్షణ అందించగా, వారి ప్రదర్శన అత్యుత్తమంగా నిలిచింది. కఠిన సాధన, నిబద్ధత, మరియు సమర్పణతో విద్యార్థులు ఈ విజయం సాధించారని స్కూల్ ప్రతినిధులు పేర్కొన్నారు.

### స్కూల్ యాజమాన్యం ప్రశంసలు

విద్యార్థుల విజయంపై డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో విజయం సాధించడం విద్యార్థుల దృఢ సంకల్పం, కఠిన శ్రమ, మరియు మానసిక స్థైర్యానికి నిదర్శనం అని వారు అభిప్రాయపడ్డారు.

విజేతలందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయంతో స్కూల్ పేరు అంతర్జాతీయ స్థాయిలో నిలిచిందని యాజమాన్యం ప్రకటించింది.

# మా భూములను కాపాడండి...

**-సీపీకి ఫిర్యాదు చేసిన బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు....**

**- కబ్జాలు చేసి అరిగోస పెడుతున్నరని ఆవేదన... స్పందించిన సీపీ...**



కమలాపూర్,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండల కేంద్రంలోనీ మా భూములను కాపాడండి అంటూ సిపికి ఫిర్యాదు చేసి బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు కబ్జాలు చేసి వరి కోస పెడుతున్నారని ఆవేదనకు స్పందించిన సిపి ఉన్నతాధికారులకు ఆదేశం సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా నిలుస్తాం వడ్నాల నరేందర్ ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను కొంతమంది కబ్జా చేసి మమ్మల్ని అరిగోస పెడుతున్నరు.. మేము బతకడం కష్టంగా ఉంది మీరే న్యాయం చేసి మా భూములను కాపాడాలని సిపి అంబర్ కిషోర్ కు విన్నవించుకున్నరు కమలాపూర్ బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు. సోమవారం సిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఆయనను కలుసుకున్న బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు బీసీ కాలనీ పద్మశాలి కులానికి చెందిన కొన్ని ప్లాట్లను ఎస్సి కులానికి చెందిన కొందరు కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నరని, ఇండ్ల నిర్మాణం చేపడుతుంటే అడ్డుకొని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కబ్జా చేసి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వెంటనే స్పందించిన సీపీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు... ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్ మాట్లాడుతూ ఇదే విషయమై గత వారం రోజుల క్రితం కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇవాళ సిపి అంబర్ కిశోర్ ను కలిసి ఫిర్యాదు చేశామని కాలనీ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు. సమస్యకు ఆఫీసర్ల నుండి పరిష్కారం దొరకని యెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, కబ్జాదారులు ఇకనైనా ఆకబ్జాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, పద్మశాలి కులస్తులు వావిలాల మురళి, వెంగళ బాలకృష్ణ, బీసీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు....

# ఎన్టీఆర్ అభిమాన సంఘం అడహక్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక



తొర్రూర్,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగుజాతి గర్వించదగ్గ మహానీయుడు డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని ఈ రోజు పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా పేర్ల జంపన్నఎంపిక కాగా, కో కన్వీనర్లుగా ధరావతు భీమానాయక్, సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్, రామగిరి మురళీధర్, మంగళపెల్లి ఆశయ్య, వీ. రమేష్, పల్లె ఏకాంతం, కొయ్యడ సాంబశివ గౌడ్ లు బాధ్యతలు స్వీకరించారు.గౌరవ సలహాదారులుగాలిదొనికెన కుమారస్వామి, పోతురాజు యాకేందర్, తుర్పాటి చిన్న అంజయ్య, అన్నమనేని శ్రీనివాస్ రావు, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, బిజ్జాల శంకర్, పేర్ల ఉప్పలయ్య, భాస్కర్ లను నియమించారు. కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య, పస్తం ఉప్పలయ్య, పేర్ల సమ్మయ్య, గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎన్టీఆర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సేవా కార్యక్రమాలను కొనసాగించాల్సిన బాధ్యత తమపై ఉందని వెల్లడించారు. ఎన్టీఆర్ అభిమానుల ఐక్యత, సంకల్పమే ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తుందని నేతలు అన్నారు.

# కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ



ఇనుగుర్తి,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి గుర్రం ప్రవీణ్ కుమార్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి డిసెంబర్ నెలలో జరిగిన నేషనల్ మీన్స్ కం మేరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపి జనరల్ విభాగంలో స్కాలర్షిప్ కు అర్హత సాధించిన కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గుర్రం ప్రవీణ్ కుమార్. ఉపాధ్యాయ బృందం అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో ఎన్ ఎం. ఎం. ఎస్ పరీక్షకు ఎంపికయ్యాడు తద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల స్కాలర్షిప్ కేంద్ర ప్రభుత్వం నుండి విద్యార్థి ప్రవీణ్ కు అందుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోలి శ్రీనివాసరెడ్డి, రుద్రపాటి రాజయ్య,సట్ల రంగయ్య,దయాకర్,బలరాం, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన ఆకుల సతీష్



నిజాంపేట్ ప్రభుత్వ భూమి 233/21 లో 1100 గజాల కబ్జాపై కలెక్టర్ కి మరియు ప్రజావాణిలో సాయినాథ్ కాలనీ ప్రజలతో కలిసి మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి & ఆకుల సతీష్ & ఇతర నాయకులు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణం చేపడుతూ చివరికి అధికారులు చేయవద్దన్న కబ్జ చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టిన కల్వకుంట్ల కన్నారావు కంచర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని బోర్డు నాటాలని కలెక్టర్ని అడిషన్ కలెక్టర్ను కోరడమే కాకుండా బాచుపల్లి ఎమ్మార్వో తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు...

జగద్గిరిగుట్ట బస్ డిపో కి 10 ఎకరాల కేటాయించాలని..

తెలంగాణ రాష్ట్రం అన్ని జిల్లాల నుంచి జగద్గిరిగుట్టలో ప్రజలు ఉండటం వల్ల రోజు 80 జిల్లా బస్సులు రావడం మరియు రాత్రిపూట 40 బస్సులు పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడడం మరియు గత పై సంవత్సరాలుగా ఖాళీ ప్రదేశం ఎక్కడ లేకుండా నిర్మాణం జరగడం వల్ల లోకల్ జిల్లా బస్సుల వల్ల ట్రాఫిక్ రద్దీ వల్ల ప్రతిరోజు నరకం ప్రజలు చూస్తున్నారు. కావున జగతిగిరి గుట్ట బస్ డిపో కోసం హెచ్ఎంటి నందు సర్వేనెంబర్ 50లో 10 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని అదేవిధంగా ప్రభుత్వం కూడా బస్టాండ్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరుతు, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ మరియు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద 2019 ఎంపీ ఎన్నికల్లో బస్ డిపో ఏర్పాటు చేస్తామని ఎన్నికల తర్వాత హామీ మర్చిపోయిన ప్రజలకు ట్రాఫిక్ నరకం మరియు రాత్రిపూట పార్కింగ్ లో ఉన్న 40 బస్సులు డ్రైవర్ల బాధలు వర్ణనాతీతం. కావున తక్షణమే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ స్థలము మరియు నిధులు కేటాయించి మీనీ తెలంగాణ అయినా జగద్గిరిగుట్ట ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని %ఖుఎబశ్రీఖ ఞఫ్త్రఱంప్త్ర% కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని అరుణ్ రావు, కవితా రెడ్డి పాండు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి

**ఖండించిన ఎన్. బి.ఎం. ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఎన్.బి.ఎం.ఐ జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై కాదు.. ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు.కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటాము అని రవి రాజ్ రాథోడ్ వెల్లడించారు.

# మందుబాబులకు షాక్..

**ఏపీలో మద్యం ధరలు పెంపు..**

**వాటికి మినహాయింపు!**



మందుబాబులకు ఏపీ సర్కారు షాకిచ్చింది. లిక్కర్ ధరలను 15 శాతం పెంచుతూ ఏపీ ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే మూడు కేటగిరీలుగా మద్యం సరఫరా చేయాలని ఏపీ ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. దేశీయంగా తయారయ్యే మద్యం, విదేశీ మద్యం, బీర్.. ఇలా మూడు కేటగిరీలుగా ఇకపై మద్యం సరఫరా జరగనుంది. అలాగే దేశీయంగా తయారయ్యే విదేశీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు ఏఈఆర్‌టీ వసూలు చేయనున్నారు. మరోవైపు మద్యం అమ్మకాలపై మార్జిన్‌ను ఏపీ ప్రభుత్వం ఇటీవల 14.5 నుంచి 20 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రూ.99లకు అమ్మే బ్రాండ్, బీర్ మినహా మిగతా అన్ని కేటగిరీల్లోనూ ధరలు పెంచుతూ ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

మరోవైపు 2024 అక్టోబర్‌లో ఏపీ ప్రభుత్వం నూతన లిక్కర్ పాలసీ తెచ్చింది. ఈ పాలసీ ప్రకారం లిక్కర్ షాపుల నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. సుమారుగా 3 వేల షాపులకు లైసెన్సులు జారీ చేశారు. అయితే మద్యం షాపులు దక్కించుకున్న వారు.. 14.5 శాతం మాత్రమే మార్జిన్ ఇస్తూ ఉండటంతో ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. మార్జిన్ పెంచాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. కమీషన్ పెంచాలంటూ కోరారు. ఈ నేపథ్యంలో రిటైల్ విక్రయాలపై మార్జిన్‌ను ఏపీ ప్రభుత్వం 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచింది.

## గీత కార్మికులకు మద్యం దుకాణాలు

మరోవైపు గీత కార్మిక కులాలకు ఏపీ ప్రభుత్వం పది శాతం మద్యం దుకాణాలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ లిక్కర్ షాపులకు సంబంధించిన లైసెన్సుల జారీ కోసం సోమవారం లాటరీ ప్రక్రియ నిర్వహించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా 15 జిల్లాల్లో ఈ ప్రక్రియ వాయిదా పడింది. మిగతా చోట్ల ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే లాటరీ ద్వారా లైసెన్సుదారుల్ని ఎంపిక చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఉభయ గోదావరి జిల్లాలు, కాకినాడ, కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో లాటరీ ప్రక్రియ వాయిదా వేశారు. వీటి పరిధిలో ఉన్న 202 దుకాణాలకు మళ్లీ లాటరీ తీయనున్నారు.

# ఏపీ ప్రజలకు చంద్రబాబు శుభవార్త..

**20 లక్షల కుటుంబాలకు లబ్ధి..**

**ఈ ఏడాదిలోనే..!**




ఏపీ ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త వినిపించారు. రాష్ట్రంలోని 20 లక్షల ఇళ్లకు ఈ ఏడాది సౌర విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది రాష్ట్రంలోని 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్ అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2 కిలోవాట్ల వరకూ ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తామని తెలిపారు. సచివాలయంలో సోమవారం ఎస్ఎల్‌బీసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు నాయుడు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కలను సాకారం చేసుకోవటంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకర్లు సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదని సూచించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకారం అందించాలని చంద్రబాబు బ్యాంకర్లకు సూచించారు.

మరోవైపు పీఎం సూర్యఘర్ పథకం కింద రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన 20.10 లక్షల విద్యుత్ కనెక్షన్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనుంది. అలాగే లబ్ధిదారులపై భారం పడకుండా.. ప్రతి నెలా కొంత మొత్తాన్ని లీజు రూపంలో ప్రభుత్వమే చెల్లించనుంది. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారు. ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసేందుకు సుమారుగా లక్షా 15 వేల రూపాయలు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.60 వేలు రాయితీ అందిస్తోంది. మిగతా 55 వేల రూపాయలను ఏపీ ప్రభుత్వమే భరించనుంది.

మరోవైపు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఈ పథకం కోసం ప్రతి నెలా రూ.200 కోట్ల వరకూ డిస్కంలకు సబ్సిడీ రూపంలో చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి.. సబ్సిడీ కింద చెల్లిస్తున్న మొత్తాన్ని ప్రాజెక్టు కోసం ఖర్చు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ప్రాజెక్టు అమలు కోసం డిస్కంలు రుణాలు తీసుకోవాలని.. ఇలా తీసుకున్న రుణం నెల వాయిదాను ప్రభుత్వమే ప్రతి నెలా చెల్లించనుంది.

మరోవైపు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 200 యూనిట్ల వరకూ ఆ కుటుంబానికి ఉచితంగా అందిస్తారు. అలాగే సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకున్నందుకు లీజు రూపంలో ప్రతి నెలా రూ.200 చొప్పున ఆదాయం లభిస్తుంది.

# ఆ 11 గొర్రెలే గర్జించే సింహాలవుతాయ్..

## పృథ్వీ వ్యాఖ్యలపై వైసీపీ ఎమ్మెల్యే రియాక్షన్



విశ్వక్‌సేన్ హీరోగా నటించిన లైలా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లో నటుడు పృథ్వీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 11 మేకలు అంటూ పృథ్వీ చేసిన స్పీచ్‌పై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ ఎమ్మెల్యే, యర్రగొండపాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్.. పృథ్వీ 11 మేకలు వ్యాఖ్యలపై రియాక్టయ్యారు. చిత్ర వేడుకల్లో నటులు హుందాగా ప్రవర్తించాలని తాటిపర్తి చంద్రశేఖర్ సూచించారు. రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు మంచిది కాదని అన్నారు. ఇప్పుడున్న 11 గొర్రెలే.. రేపు గర్జించే సింహాలవుతాయని.. శత్రువులను చీల్చి చెండాడుతాయని హెచ్చరించారు. వ్యక్తిగత కక్షలతో సినిమా ఇండస్ట్రీని బలి చేయవద్దని సూచించారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవనే సంగతిని అందరూ గుర్తుంచుకోవాలని వైసీపీ ఎమ్మెల్యే సూచించారు.

మరోవైపు ఆదివారం జరిగిన లైలా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ 150 మేకలు, 11 మేకలు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే వైసీపీని ఉద్దేశించే పృథ్వీ ఈ పొలిటికల్ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. 2019, 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి వచ్చిన సీట్లను పరోక్షంగా ప్రస్తావిస్తూ పృథ్వీ ఈ సెటైరికల్ వ్యాఖ్యలు చేశారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాష్‌ట్యాగ్ బాయ్‌కాట్ లైలా అంటూ సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పోస్టులు పెడుతున్నాయి. మరోవైపు పృథ్వీ వ్యాఖ్యలపై హీరో విశ్వక్‌సేన్ కూడా విచారం వ్యక్తం చేశారు. అప్పుడు తాను వేదిక మీద లేదని.. ఉంటే, మైక్ లాక్కునే వాడినని చెప్పుకొచ్చారు. అందరికీ తాను క్షమాపణలు చెప్తున్నానని.. ఎవరో చేసిన వ్యాఖ్యలకు కష్టపడి తీసిన తన సినిమాను బలి చేయవద్దంటూ విశ్వక్ సేన్ కోరుతున్నారు.

మరోవైపు కమెడియన్ పృథ్వీ గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ తరుపున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించగా.. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్వీబీసీ ఛైర్మన్‌గా పృథ్వీకి అవకాశం ఇచ్చారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో.. పృథ్వీపై ఆరోపణలు రావటంతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి వైసీపీకి దూరమైన పృథ్వీ.. 2024 ఎన్నికల నాటికి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి దగ్గరయ్యారు. ఎన్నికల సమయంలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ తరుపున ప్రచారం కూడా చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికల ఫలితాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ పృథ్వీ మాట్లాడారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.

# చిరంజీవి వ్యాఖ్యలపై అంబటి రాంబాబు రియాక్షన్..

**జాగ్రత్త అంటూ సెటైర్లు**




విశ్వక్ సేన్ హీరోగా నటించిన లైలా మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్లో సినీ నటుడు చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. ప్రజారాజ్యం పార్టీ రూపాంతరం చెంది జనసేనగా మారిందన్న చిరంజీవి వ్యాఖ్యలపై అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ప్రెస్‌మీట్లో విలేకర్లు ఈ విషయంపై ప్రశ్నించగా.. అంబటి రాంబాబు రియాక్టయ్యారు. ప్రజారాజ్యం పార్టీ రూపాంతరం చెంది జనసేన కాలేదని.. కాంగ్రెస్ అయ్యిందని అంబటి అన్నారు. అలాగే జనసేన కూడా మారి బీజేపీలో చేరుతుందేమో జాగ్రత్త అంటూ ఎద్దేవా చేశారు.

" ఈ విషయాన్ని చిరంజీవి ఇంత లేటుగా ఎందుకు చెప్పారో. ముందే చెప్పాలి కదా. తొండముదిరి ఊసరవెల్లి అయ్యిందంట. అలాగే ప్రజారాజ్యం పార్టీ రూపాంతరం చెంది జనసేన అయ్యిందంట. ఈ విషయాన్ని చిరంజీవి ఇప్పటి వరకూ ఎందుకు చెప్పలేదో. చిరంజీవి మంచివారు, సౌమ్యులు. రాజకీయాలకు పెద్దగా సరిపోయేవారు కాదు. ప్రజారాజ్యం పార్టీ ముదిరి ముదిరి కాంగ్రెస్‌లో కలిసింది. అలాగే జనసేన కూడా ముదిరి ముదిరి బీజేపీలో కలుస్తుందేమో జాగ్రత్తగా ఉండాలి. అన్న ఏమో కాంగ్రెస్‌లో విలీనం చేశాడు. తమ్ముడు బీజేపీలో విలీనం చేస్తాడా? ప్రజారాజ్యం మారి కాంగ్రెస్ అయ్యింది, చిరంజీవి కేంద్ర మంత్రి అయ్యారు. అలాగే జనసేన మారి బీజేపీలోకి చేరి ఆయన కేంద్ర మంత్రి అవుతారా.." అంటూ అంబటి రాంబాబు సెటైర్లు వేశారు.



మరోవైపు విశ్వక్ సేన్ హీరోగా నటించిన లైలా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఆదివారం జరిగింది. ఈ ఈవెంట్‌కు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన చిరంజీవి.. విశ్వక్‌సేన్ తండ్రి రాజు ప్రస్తావన తెచ్చారు. విశ్వక్ సేన్ తండ్రి రాజు ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారని గుర్తుచేశారు. 15 ఏళ్ల నుంచి ఆయన కుటుంబంతో సత్సంబంధాలు ఉన్నాయన్న చిరంజీవి.. ఈ క్రమంలోనే జై జనసేన అని నినదించారు. అలాగే ప్రజారాజ్యం పార్టీ రూపాంతరం చెంది జనసేన అయ్యిందని.. దీనిపై తానెంతో సంతోషంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. చిరంజీవి మాటలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. అంబటి రాంబాబు దీనిపై స్పందించారు.

2009 ఎన్నికలకు ముందు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీకి 18 స్థానాలు వచ్చాయి . అనంతరం జరిగిన పరిణామాల్లో ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి, కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. అనంతరం కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఆ పదవిలో కొనసాగారు.

# 17 నుంచి చింతలూరు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలమూరు: చింతలూరులోనున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి 22 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం బ్రహ్మోత్సవ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. ఈనెల 17న ఉదయం 5 గంటలలకు స్వామి వారి సుప్రభాతం, తోమాలసేవ, కొలువు 8గంటలకు పవిత్రోత్సవం సాయంత్రం 4 గంటల నుంచి శేషవాహనంపై ఊరేగింపు జరుగుతాయని వారు తెలిపారు. 18న గరుడ వాహనం, 19న గజవాహనం, 20న హనుమద్ వాహనం, 21న కల్పవృక్ష ముత్యాల పందిరి వాహనంపై స్వామి, అమ్మవార్ల ఊరేగింపులు జరుగుతాయన్నారు. ఆరు రోజులపాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుప్రభాతసేవ, తోమాల సేవ, లఘు అర్చన, బ్రహ్మోత్సవ సంకల్పం, స్వస్తి వాచకం తదితర సేవలు వాడపల్లి గోపాలాచార్యులు పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# గొర్రిపూడిలో శూలాల సంబరం

కరప : కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడిలో పురాణ ప్రాశస్త్యం కలిగిన బసవేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అలుగుల(శూలాల) సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కరికాల భక్తులు గత 7 దశాబ్దాలుగా ఈ సంబరాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం కరికాల భక్తులు తమ బుగ్గలకు శూలాల ను గుచ్చుకుని ట్రాక్టర్ల మీద గ్రామంలో ఊరేగారు. అంతకుముందు బసవవేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని సమీప కాలువలో స్నానం చేయించి పంచామృతాలతో అభిషేకించారు. బంకమట్టితో నంది ప్రతిమను రూపొందించి పూజలనంతరం ఆలయం వద్ద ప్రతిష్ఠించారు.



# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### వాహనదారులకు సరైన పత్రాలు లేకుంటే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై ఝాన్సీ



చిన్న గూడూర్ ఫిబ్రవరి 10(క్రాంతిన్యూస్) :చిన్న గూడూరు మండల కేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు..వాహన దారులు ట్రాపిక్ నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై ఝాన్సీ అన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపైచర్యలు ఉంటాయని ఆమెఅన్నారు. అనంతరం వాహనాలను తనిఖీలు చేశారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి.

### -ఈ అసెంబ్లీ సమావేశాలలో ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రకటన చేయాలి- జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు

ఖమ్మం,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ను పూర్తి స్థాయిలో తక్షణమే విడుదల చేయాలనీ ,ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని జార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో జిల్లా కమిటీ నిర్వహించిన

ప్రెస్ మీట్ లో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించని కారణంగా విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందని అన్నారు. విద్యా కమిషన్ లు, ఇతర కమిటీలు శోకేజులు మాదిరిగా మారాయని ఎద్దేవా చేశారు. గత ఆరునెలల కాలంలో

డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహించాయని, మళ్ళీ నిర్వహిస్తామని అంటున్నారని గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వారి సమస్యను పరిష్కరించి , విద్యార్థులకు న్యాయం చేయాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రజల చిరకాల వాంఛ గా మారిని ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు పై ప్రకటన చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జిల్లా మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీవాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర ముఖ్యమంత్రి తో స్పష్టమైన ప్రకటన చెప్పించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం ఈ అసెంబ్లీ సమావేశాలలోనైనా విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలనీ అన్నారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్




చేశారు. మరియు తక్షణమే తెలంగాణ విద్యాశాఖకి మంత్రిని కేటాయించాలని,తద్వారా విద్యా రంగ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై, కోచింగ్ సెంటర్, అకాడమీలపై పై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఉన్నత అధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పై అంశాలపై జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.

అన్ని విద్యార్థి సంఘాలను సమన్వయం చేసుకొని ఐక్య కార్యాచరణ తో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ ప్రెస్ మిట్ లో జార్జిరెడ్డి పి.డి ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్, సహాయ కార్యదర్శి సి.ఎచ్.అజయ్, నాయకులు శ్యామల, కైఫ్, ఇందు, శ్రావణి, అనిత, నాగరాజు,రాజేష్, గోపి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కనీ వినీ ఎరుగని రీతిలో

## ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ట్యాలెంట్ అవార్డ్స్ 2025




హైదరాబాద్,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): సౌమిత్ మీడియా, మోర్ఢ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ట్యాలెంట్ అవార్డ్స్ 2025 కార్యక్రమం స్థానిక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ ఆడిటోరియంలో అతిరధ మహారధులు, సినీ రంగ ప్రముఖులు, అవార్డు విజేతలు, సినీ అభిమానుల సమక్షంలో చాలా గ్రాండ్ గా జరిగింది.

ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ ఫిల్మ్స్, ఫీచర్ ఫిల్మ్స్ కేటగిరీలో నటన, దర్శకత్వం, నిర్మాణ విలువల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు టాలెంట్ అవార్డ్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ అవార్డు మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా పొలిటికల్ లీడర్ వేణుగోపాలా చారి, శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లెజెండ్రీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు, పుష్ప మూవీ సేమ్ నటుడు కేశవ్, ప్రముఖ టీవీ నటుడు కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ ఫేమ్ రాంబాబు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రాధా మనోహర్ దాస్, గాయని, సెన్సార్ బోర్డు మెంబర్ అరుణ సుబ్బారావు, ఫిల్మ్ ఫెస్టివల్ బ్రాండ్ అంబాసిడర్ మోడల్, నటి మీనూ సింగ్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా (టీ ఎఫ్ సి సి ప్రచార కమిటీ), శతాధిక లఘు చిత్రాల దర్శకుడు పిసి ఆదిత్య , ఆర్పీ 7, ఒమేగా ఇండియా టీవీ న్యూస్ సీఎండి రాజ్ ప్రకాష్, వైఎస్ఎం ఛైర్మెన్ శ్రీకాంత్ జోసెఫ్ వంటి ఉద్దండులైన వారి చేతులు మీదుగా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ 2005 విజేతలకు అవార్డులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో అవార్డులు అందుకున్నప్రతీ ఒక్కరికీ ముఖ్య అతిథులు అభినందనలు తెలిపారు. ప్రతిభ ఉన్న వారిని వెలుగులోకి తెచ్చేందుకు ఈ అవార్డులు వెన్నుదన్నుగా నిలుస్తాయని ఇంతటి భారీ కార్యక్రమం చేపట్టిన సౌమిత్




మీడియా అధినేత డాక్టర్ వంశీ కృష్ణని, మోర్ఢ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ని, ఈ కార్యక్రమం ఇంత గ్రాండ్ గా చేసేందుకు అహర్నిశలు పని చేసిన టీజీ 24 టీవీ ఫౌండర్ ఢ సిఈఓ యాసిఫ్ పాషా ని, వైభ్ న్యూస్ శ్రీధర్ ని, టీజీ 24 టీవీ ఛైర్మన్ మహ్మద్ అప్సర్ పాషా ని, టీజీ 24 టీవీ మేనేజింగ్ డైరక్టర్ ఎండీ యాకూబ్ పాషా ని, టీజీ 24 టీవీ డైరక్టర్ యాజిద్ పాషా ని, విజయ చిత్ర ఈ పేపర్ ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్ ని , మీడియా పార్టనర్స్ ను, కార్యక్రమాన్ని ఎనర్జీ తో నడిపించిన యాంకర్స్ నేహా మౌనిక , ప్రాచిలకు ముఖ్య అతిదులు మరియు సౌమిత్ మీడియా , మోర్ఢ్ ఫౌండేషన్ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఇంకా.. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ కృష్ణ సినిమా రంగంతో తమ కుటుంబానికున్న అనుభందాన్ని గురించి మాట్లాడుతూ... మా నాన్న స్వర్గీయ అత్యం రామ్ మోహన్ రావు పూర్ణ పిక్చర్స్ సంస్థలో సినిమా పంపిణీదారుడుగా చాలా ఏళ్ళు పని చేసారు.నేను వృత్తి రీత్యా డాక్టర్ ను అయినా సినిమా రంగం అంటే చిన్నప్పటి నుండి అభిమానం ఉండటంతో శ్రీనివాస్ నేదునూరి దర్శకత్వంలో వికే ఎంటర్టైన్మెంట్ సంస్థను స్థాపించి ప్రొడక్షన్ నం 1 తో సినిమా రంగంలోకి ఎంట్రీ ఇస్తున్నామని మీ ఆశీర్వాదం కావాలని అనౌన్స్మెంట్ పోస్టర్ ను అందరి సమక్షంలో లాంఛ్ చేశారు.అలాగే విజయచిత్ర సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస్ నేదునూరి దర్శకత్వంలోనే గుర్రపు విజయకుమార్ నిర్మాతగా, విశాల్ సహ నిర్మాతగా మరో చిత్రం అనౌన్స్మెంట్ పోస్టర్ లాంఛ్ చేయడం జరగడం విశేషం. ఈ చిత్రాల ద్వారా ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిస్తామని డాక్టర్ వంశీ కృష్ణ తెలిపారు. అవార్డు విన్నర్స్ అందరికీ అభినందనలు తెలిపారు.




# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



గీసుకొండ,10 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ రోడ్డులోని ఎస్ ఎస్ గార్డెన్ లో సంగెం గీసుగొండ మండలాలు మరియు 15,16,17 డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బీసీల దశాబ్దాల పోరాటం బిసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది అని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి, స్థానిక సంస్థల



ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే' పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగ నిర్వహించింది అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని,దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. పార్టీలో 10 సంవత్సరాలు కష్టపడిన వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలుకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,సన్న వడ్లకు 500 రూ బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య క్రాంతి
epaper.krtvnews.com

# కీళ్ల నొప్పులకు దివ్యౌషధం..
# రోజూ ఒక స్పూన్ ఈ గింజలు తినండి

హెల్త్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్):జనపనారతో సంచులు కుడతారు. ఈ నారతో తాళ్లు , అల్లికలు అల్లుతారని తెలుసు . కానీ జనప విత్తనాలు తినొచ్చని మనలో చాలామందికి తెలీదు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి నిపుణులు చెబుతున్నారు. జనప విత్తనాలు, శాస్త్రీయ నామం కార్నోరస్ ఒలిటోరియస్. పోషకాలతో నిండి ఉన్నాయి . వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను చూద్దాం..



పోషకాలతో సమృద్ధి: జనప విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు (ఏ,సి,ఈ,కే ), ఖనిజాలు (కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జనప విత్తనాలలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

జీర్ణక్రియకు తోడ్పాటు: జనప విత్తనాలలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జనప విత్తనాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

ఎముకలను బలపరుస్తుంది: జనప విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం , ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి , బోలు ఎముకల వ్యాధిని నివారిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి బయటపడొచ్చు. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఉపసమనం పొందవచ్చు.

చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది: జనప విత్తనాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి . వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి.

బరువు తగ్గడానికి సహాయపడుతుంది: జనప విత్తనాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: జనప విత్తనాలలో ఫైబర్ . మెగ్నీషియం ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

జనప విత్తనాలను మీ ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిని సలాడ్లు, స్మూతీలు, పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలుపుకోవచ్చు. వాటిని వేయించి స్నాక్స్‌గా కూడా తినవచ్చు.

జనప విత్తనాలు ఆరోగ్యానికి చాలా మంచివి, కానీ వాటిని మితంగా తీసుకోవడం ముఖ్యం. అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. గర్భిణీ స్త్రీలు , పాలిచ్చే తల్లులు జనప విత్తనాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# ఏ వేలు నొక్కితే రక్తపోటు తగ్గుతుంది?




హెల్త్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్):గుండె ఆరోగ్యానికి రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇది ఆక్యుప్రెషర్‌తో సాధ్యమవుతుంది. అది ఎలాగో తెలుసుకుందాము. ఆక్యుప్రెషర్ అనేది ఒక ప్రత్యామ్నాయ వైద్య పద్ధతి.ఈ పద్ధతిలో శరీరంలోని ప్రత్యేక బిందువులపై ఒత్తిడిని వర్తింపజేయడం ద్వారా చికిత్స జరుగుతుంది.మధ్య వేలుపై తేలికగా నొక్కితే బిపిని నియంత్రించవచ్చని నమ్ముతారు.ఆక్యుప్రెషర్ పాయింట్లు నరాలను ఉత్తేజపరుస్తాయి, ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి, ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.ఇందుకోసం ముందుగా హాయిగా కూర్చుని లోతైన శ్వాస తీసుకోండి.తర్వాత మధ్య వేలు కొనను 2-3 నిమిషాలు తేలికగా నొక్కండి.బిపిని నియంత్రించడానికి క్రమంతప్పకుండా వ్యాయామం, సరైన ఆహారం, ఒత్తిడి నిర్వహణ అవసరం.

# మిక్సీలో పచ్చడి గ్రైండ్ చేస్తున్నారా?



హెల్త్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్):మనలో చాలా మందికి ఇడ్లీ, దోశ, వడ వంటి టిఫిన్స్‌లోకే కాకుండా.. భోజనంలోకీ వివిధ రకాల పచ్చళ్లను తినడం అలవాటు ఉంటుంది. అయితే మిక్సీ, వెట్ గ్రైండర్ వంటివి వచ్చాక.. చాలా మంది రోటిలో నూరుకోవడం మానేశారు. కానీ ఇలాంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో రుబ్బుకున్న పచ్చళ్లలో కంటే రోట్లో నూరుకున్న పచ్చడిలోనే ఎక్కువ పోషకాలు, రుచి ఉంటాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. మరి, మిక్సీలో చేసిన పచ్చడి కంటే రోట్లో రుబ్బుకున్న పచ్చడికి ఎందుకంత రుచి వస్తుంది? దీంతో మన ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? ఇప్పుడు తెలుసుకుందాం.

వారానికి మూడుసార్లు!

మనం పచ్చళ్లలో వాడే పదార్థాల వల్ల ఫైబర్, ఫైటోన్యూట్రియంట్స్ వంటి పోషకాలన్నీ శరీరానికి అందుతాయని నిపుణులు అంటున్నారు. అందుకే వారానికి కనీసం మూడుసార్లు ఏదో ఒక పచ్చడిని ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. పచ్చళ్లను భోజనంలో ముఖ్యంగా లంచ్‌లో తీసుకోవడం వల్ల మధ్యాహ్నం తిన్నాక వచ్చే ఒక రకమైన నిద్ర మత్తు, అలసటకు దూరంగా ఉండచ్చని వెల్లడిస్తున్నారు.

మిక్సీ/గ్రైండర్‌లో ఎందుకు వద్దు?!

మనలో చాలామంది చట్నీ అనగానే మిక్సీ, వెట్ గ్రైండర్‌లో రుబ్బుతుంటారు. ఇందులో వేస్తే త్వరగా పని పూర్తవడంతో పాటు ఎలాంటి అసౌకర్యం లేకుండా సులభంగా చట్నీ చేసేయచ్చని అనుకుంటారు. కానీ, నిజానికి ఇలా మిక్సీలో చట్నీ చేయడం వల్ల వాటిలోని పోషకాలన్నీ నశించిపోతాయని నిపుణులు చెబుతున్నారు. మనం పచ్చడి కోసం వాడే పదార్థాల్లో ఉండే కొన్ని సూక్ష్మ పోషకాలు వేడికి తట్టుకోలేవని.. కాబట్టి మిక్సీ/గ్రైండర్‌లో పచ్చడి చేసే క్రమంలో ఉత్పత్తయ్యే వేడి వల్ల ఇవన్నీ నశించిపోతాయని అంటున్నారు. అదే రోట్లో రుబ్బుకునే పచ్చళ్ల కోసం పచ్చడి బండను ఉపయోగిస్తుంటారు. ఇది ఉష్ణ నిరోధకం కాబట్టి పచ్చడి చేసే క్రమంలో వేడి పుట్టకుండా అందులోని పోషకాలన్నీ అలాగే నిక్షిప్తమై ఉంటాయని వివరిస్తున్నారు. ఇలా రోట్లో చేసే పచ్చడి వల్ల ఆయా పదార్థాల్లోని సుగుణాలన్నీ మన శరీరానికి అంది.. చక్కటి రుచినీ ఆస్వాదించవచ్చని వెల్లడిస్తున్నారు. 2015లో **Journal of Food Science and Technology**లో ప్రచురితమైన **“Effect of Processing on the Antioxidant Activity of Chutneys”** అనే అధ్యయనంలో ఈ విషయం తేలింది. ఇందులో డాక్టర్లు రేఖ సింఘాల్, డాక్టర్ పుష్ప, డాక్టర్ అపర్ణ పాల్గొన్నారు.

ప్రయోజనాలెన్నో!

మనం సాధారణంగా చట్నీ కోసం ఉపయోగించే కొబ్బరి, పల్లీ, అల్లం, వెల్లుల్లి, నువ్వులు, ఆకుకూరలు, కాయగూరల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయని చెబుతున్నారు. అలాగే ఇందులో మంచి కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయని వివరిస్తున్నారు. ఫలితంగా కణాల దెబ్బతినడాన్ని నిరోధించడంతో పాటు క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల రాకుండా సహాయ పడుతుందని వెల్లడిస్తున్నారు. అయితే వీటిలో ఉప్పు కారాలు తగ్గించి.. మితంగానే తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

పచ్చడి తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా శరీరంలోని కణాలు రక్తంలోని గ్లూకోజ్‌ను మరింత సమర్థంగా ఉపయోగించుకుంటాయని వివరిస్తున్నారు. ఇంకా థైరాయిడ్ సమస్యతో బాధపడే వారు విపరీతమైన అలసటకు గురవుతుంటారు. అలాంటి వారు రోజూ తప్పనిసరిగా చట్నీ తీసుకోవడం మంచిదని.. తద్వారా ఆ అలసటను దూరం చేసుకోవచ్చని తెలిపారు. అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారికి రోటి పచ్చళ్లు మంచి ప్రత్యామ్నాయం అని చెబుతున్నారు. ఎందుకంటే ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా డి, బి12 వంటి విటమిన్ల లోపం ఉన్న వారు రోజూ తీసుకునే ఆహారంలో చట్నీని తప్పనిసరిగా భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రెగ్నెన్సీ కోసం ప్లాన్ చేసుకునే వారు, సంతాన సమస్యలతో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లను రోజూ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందని తెలిపారు. గుండె ఆరోగ్యానికి కూడా రోటి పచ్చళ్లు చక్కగా ఉపయోగపడతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా కొలెస్ట్రాల్‌తో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లు నిరభ్యంతరంగా తినచ్చంటున్నారు.

# శతకొట్టి.. రికార్డులు కొల్లగొట్టిన సఫారీ ఓపెనర్!



స్పోర్ట్స్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్ ): సౌతాఫ్రికా ఓపెనర్ తన ఆరంభ మ్యాచ్‌లోనే రికార్డులను కొల్లగొట్టాడు. పాకిస్తాన్‌లో జరుగుతున్న ట్రై సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌పై సఫారీ ఆటగాడు మాథ్యూ బ్రీట్జ్కీ తన తొలి మ్యాచ్‌లోనే 150 పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. వన్డే అరంగేట్రంలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

పాకిస్తాన్ ట్రై సిరీస్‌లో భాగంగా లాహోర్‌లోని గడాఫీ స్టేడియం వేదికగా సౌతాఫ్రికా-న్యూజిలాండ్ మధ్య రెండో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా జట్టు 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. కొత్త ఆటగాళ్లతో బరిలోకి దిగిన సఫారీ జట్టులో స్మిత్ 41, వియాన్ ముల్డర్ 64 పరుగులు చేసి రాణించారు. డెబ్యూ ఆటగాడు మాథ్యూ బ్రీట్జ్కీ 148 బంతుల్లో 150 పరుగులు చేసి తన సత్తా చాటాడు. అరంగేట్రం మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో బ్రీట్జ్కీ 150 పరుగులతో తొలి స్థానంలో నిలిచాడు. విండీస్ దిగ్గజ ఆటగాడు డెస్మండ్ హేన్స్ ఇప్పటి వరకు 148 పరుగులతో టాప్ ప్లేస్‌లో ఉండగా ఆ రికార్డును బ్రీట్జ్కీ బద్దలుకొట్టాడు. ఇక వన్డే డెబ్యూ మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన సౌతాఫ్రికా ఆటగాళ్లలో బ్రీట్జ్కీ నాలుగో ప్లేయర్. కొలిన్ ఇంగ్రామ్ 2010లో జింబాబ్వేపై, టెంబా బవుమా 2016లో ఐర్లాండ్‌పై, రీజా హెండ్రిక్స్ 2018లో శ్రీలంకపై సెంచరీలు నమోదు చేశారు.

వన్డే డెబ్యూ మ్యాచ్ సెంచరీ హీరోలు

సౌతాఫ్రికా ఓపెనర్ మాథ్యూ బ్రీట్జ్కీకి ముందు వన్డే డెబ్యూ మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన ఆటగాళ్లు వీళ్లే. డెన్నిస్ అమిస్ (ఇంగ్లండ్), డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే), సలీం ఇలాహి (పాక్), మార్టిన్ గప్టిల్ (న్యూజిలాండ్), ఇంగ్రామ్ (సౌతాఫ్రికా), రాబర్ట్ నికోల్ (న్యూజిలాండ్), ఫిల్ హ్యూస్ (ఆసీస్), లంబ్ (ఇంగ్లండ్), మార్క్ చాప్‌మన్ (న్యూజిలాండ్), కేఎల్ రాహుల్ (భారత్), బవుమా (సౌతాఫ్రికా), ఇమామ్ ఉల్ హక్ (పాకిస్తాన్), రీజా హెండ్రిక్స్ (సౌతాఫ్రికా), ఆబిద్ అలీ (పాక్), రహ్మానుల్లా గుర్బాజ్ (అఫ్ఘనిస్తాన్), ఇంగ్లిష్ (స్కాట్లాండ్), అమీర్ జాంగూ (విండీస్).

## యూనివర్సల్ బాస్‌నే దాటేసిన హిట్ మ్యాన్.. సిక్సర్ కా బాప్‌గా రోహిత్!

స్పోర్ట్స్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్ ):క్రికెట్‌లో అరివీర భయంకరుడు, యూనివర్సల్ బాస్‌గా పేరొందిన వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు క్రిస్ గేల్ రికార్డును హిట్ మ్యాన్ ఊదేశాడు. తాను ఫామ్‌లోకి వస్తే రికార్డులు ఎలా సాగిలపడతాయో రోహిత్ శర్మ చూయించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ ఫుల్ ఫామ్‌లోకి వచ్చి పలు రికార్డులు బద్దలుకొట్టాడు.



అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన లిస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రెండో స్థానంలో నిలిచాడు. కటక్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో హిట్‌మ్యాన్ ఏడు సిక్సర్లతో విరుచుకు పడ్డాడు. దాంతో వన్డేల్లో క్రిస్ గేల్ పేరిట ఉన్న 331 సిక్సర్లను దాటేసి రెండో స్థానానికి ఎగబాకాడు. కేవలం 259 ఇన్నింగ్స్‌లలోనే రోహిత్ శర్మ 334 సిక్సర్లు బాదాడు.

అత్యధిక వన్డే సిక్సర్లు బాదిన ఆటగాడిగా పాకిస్తాన్ మాజీ ప్లేయర్ షాహిద్ అఫ్రిది టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అఫ్రిది 369 ఇన్నింగ్స్‌లలో 351 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత స్థానంలో రోహిత్ శర్మ (334), క్రిస్ గేల్ (331), సనత్ జయసూర్య (270), ఎంఎస్ ధోనీ (229) ఉన్నారు. అత్యంత తక్కువ ఇన్నింగ్స్‌లలోనే రోహిత్ శర్మ 334 సిక్సర్లు నమోదు చేయడం విశేషం. మరో 18 సిక్సర్లు బాదితే అఫ్రిది రికార్డును కూడా బద్దలు కొట్టొచ్చు.

ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చాడు. గత కొంతకాలంగా ఫామ్‌లేక తీవ్ర ఒత్తిడిలో ఉన్న రోహిత్ ఎట్టకేలకు బ్యాక్ అయ్యాడని చెప్పొచ్చు. రోహిత్ ఇక క్రికెట్‌కు గుడ్ బై చెప్పాలన్న వారికి ఈ ఇన్నింగ్స్ చెంపపెట్టు లాంటిదనే చెప్పొచ్చు. 90 బంతులు ఆడిన రోహిత్ 12 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 119 పరుగులు చేశాడు.

రికార్డులు నమోదు

కటక్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ పలు రికార్డులు కూడా నమోదు చేశాడు. వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన రెండో బ్యాటర్‌గా నిలవడమే కాకుండా భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ 15335 పరుగులతో ఇప్పటి వరకు టాప్‌లో ఉండగా రోహిత్ మూడు ఫార్మాట్లలో కలిపి 15404 పరుగులు చేసి మొదటి స్థానంలో నిలిచాడు.

వన్డేల్లో 32వ శతకాన్ని నమోదు చేసిన రోహిత్ భారత్ తరఫున అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో మూడో బ్యాటర్‌గా నిలిచాడు. వన్డేల్లో విరాట్ కోహ్లి 50, సచిన్ 49 సెంచరీలు చేయగా రోహిత్ 32 శతకాలతో మూడో స్థానంలో ఉన్నాడు. అదేవిధంగా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో రోహిత్ నాలుగో స్థానంలో నిలిచాడు. ద్రవిడ్ 10,889 పరుగులు చేయగా, రోహిత్ 10,987 పరుగులతో అతన్ని వెనక్కి నెట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ ఫామ్‌లో రావడంతో టీమిండియా ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు.

# గంభీర్ సార్.. వీళ్లని ఆఖరి వన్డేలో అయినా ఆడిస్తారా?

స్పోర్ట్స్ న్యూస్,10 ఫిబ్రవరి(క్రాంతిన్యూస్ ):గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి టీమిండియాలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. భారత క్రికెటర్లకు రకరకాల పరీక్షలు పెట్టి తాను కోరుకున్నట్టు మార్చుకుంటున్నాడు. ప్రయోగాలకే పెద్దపీట వేస్తున్న గంభీర్ మూడు ఫార్మాట్లకు దాదాపు మూడు జట్లని సిద్ధం చేసేశాడు. రోహిత్, కోహ్లి మినహాయిస్తే మిగతావాళ్లకు మ్యాచ్‌లో ఛాన్స్ గగనంగా మారింది.

ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో ఉన్న రిషబ్ పంత్, అర్షదీప్ సింగ్‌కి ఇంగ్లండ్ జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఇప్పటివరకు ఛాన్స్ ఇవ్వలేదు. రెండో మ్యాచ్‌లో కనీసం రిషబ్‌ను తీసుకుంటారేమో అనుకున్నా గంభీర్ అవకాశం ఇవ్వలేదు. టీమిండియా కీలక బౌలర్ అర్షదీప్‌కు కనీసం మూడో మ్యాచ్‌లో అయినా బెర్త్ కన్ఫర్మ్ చేయాలంటూ క్రికెట్ అభిమానులు కోరుతున్నారు.

ఇంగ్లండ్‌పై తొలి రెండు వన్డేల్లో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ని ఆడించారు. మొదటి వన్డేలో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కి వచ్చిన రాహుల్ కేవలం రెండు పరుగులే చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో కాట్ అండ్ బౌల్డ్ అయ్యాడు. రెండో వన్డేలోనూ ఆరో స్థానంలో వచ్చి పది పరుగులు చేసి షాట్‌కి ప్రయత్నించి వికెట్ల వెనక దొరికిపోయాడు. తొలి రెండు మ్యాచ్‌లలో విఫలమైన రాహుల్ స్థానంలో మూడో వన్డేలో అయినా రిషబ్ పంత్‌కి ఛాన్స్ ఇస్తారో లేదో వేచి చూడాలి.

రిషబ్ పంత్ ఇప్పటివరకు వన్డేల్లో కేవలం 27 ఇన్నింగ్స్‌లు మాత్రమే ఆడాడు. 27 ఇన్నింగ్స్‌లలో 33.50 యావరేజ్, 106.21 స్ట్రైక్ రేట్‌తో 871 పరుగులు చేశాడు. వీటిల్లో ఒక సెంచరీతో పాటు ఐదు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి.



పొట్టి ఫార్మాట్ బౌలర్ హర్షిత్ రాణా కోసం తొలి రెండు మ్యాచ్‌లకు అర్షదీప్‌ను బెంచ్‌కే పరిమితం చేశారు. హర్షిత్ రాణా రెండు వన్డేల్లోనూ ఓవర్‌కి ఆరు పరుగులకు పైగానే సమర్పించుకున్నాడు. తొలి వన్డేలో ఏడు ఓవర్లు బౌలింగ్ చేసి 53 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకోగా.. రెండో వన్డేలో 9 ఓవర్లు బౌలింగ్ చేసి 62 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో కీలక పేసర్‌గా ఉన్న అర్షదీప్‌కి వన్డేల్లో కనీసం ప్రాక్టీస్ కూడా లేకుండా చేయడం ఏంటంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. షమీతో పాటు అర్షదీప్ సింగే రేపు ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రధాన పేసర్. ఒకవేళ బుమ్రా గాయం నుంచి కోలుకోకపోతే అతని స్థానంలో హర్షిత్ రాణాతో బరిలో దిగాలనే ఆలోచనలో కోచ్ గంభీర్ ఉన్నట్టున్నాడు. అందుకే ఇంగ్లండ్‌తో వన్డేల్లో రాణాతో బౌలింగ్ చేయిస్తున్నాడు. ఇప్పటికే సిరీస్ గెలవడంతో మూడో మ్యాచ్‌లో అయినా ఇప్పటివరకు ఆడని రిషబ్ పంత్, అర్షదీప్ సింగ్‌కు అవకాశం ఇస్తారేమో చూడాలి.

క్రాంతి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా..

మూవీ న్యూస్,10 ఫిబ్రవరి(పబ్లిక్ న్యూస్): టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ లైలా. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్.. ఈసారి లైలాగా ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నాడు విశ్వక్ సేన్. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. లైలా సినిమాను బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. దానికి కారణం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వి చేసిన కామెంట్స్.. సినిమా మొదలయ్యేటప్పుడు 150గొర్రెలు ఉన్నాయి. సినిమా చివరికి 11 గొర్రెలు అయ్యాయి అంటూ పృథ్వి చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారాన్ని రేపాయి. దాంతో సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీని పై హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు క్లారిటీ ఇచ్చారు . ఈ మేరకు ఓ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. దాంట్లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఆ పలాన వ్యక్తి స్టేజి మీద ఏం మాట్లాడుతాడు అనేది మేము ఎలా కంట్రోల్ చేయగలుగుతాం. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతున్నప్పుడు నేను, నిర్మాత సాహు గారు చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకి వెళ్ళాము. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే సోషల్ మీడియా అంతా బాయ్ కాట్ లైలా అని కనిపించింది. మ్యాటర్ ఏంటి అని ఆరా తీస్తే అప్పుడు విషయం మాకు అర్థమైంది. ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము అక్కడే ఉంటే కచ్చితంగా ఆపేవాళ్ళం లేదంటే అక్కడే క్షమాపణ చెప్పే వాళ్ళము. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి చదువు సంస్కారం



నేను నేర్పియలేను కదా. స్టేజ్ మీద మాట్లాడిన ఆ వ్యక్తి అనుభవం అంతా వయసు లేదు నాకు. ఆయన అలా ఎందుకు మాట్లాడారు అనేది మాకు తెలియదు. సినిమాలో నటించాడు కాబట్టి స్టేజి మీదకి పిలిచి మాట్లాడమని చెప్పాము అంతేకానీ ఆయన ఏం మాట్లాడుతాడు అనేది మేము కంట్రోల్ చేయలేము. ఎవరో ఒకరు చేసిన తప్పుకు మా సినిమాను బలి చేయొద్దు అని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడానికి మీడియా ముందుకు వచ్చాము.. సినిమాలో ఎన్ని గొర్రెలు ఉంటాయో.. చివరకు వచ్చేసరికి కూడా అన్ని గొర్రెలు మాత్రమే ఉంటాయి. మా సినిమా ఈవెంట్ లో జరిగింది కాబట్టి నేను సారీ చెప్తున్నాను. దయచేసి మా సినిమాను చంపేయకండి. మాది సినిమా ఈవెంట్ రాజకీయాలు మాట్లాడకూడదు.. కానీ అనుకోకుండా అలా జరిగింది. నాకు రాజకీయాలు మాట్లాడేంత అనుభవం కూడా లేదు. ఆయన మాట్లాడేటప్పుడు నేను ఎదురుగా ఉన్నానని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా.. అని విశ్వక్ సేన్ అన్నారు.

# సెన్సిబుల్ డైరెక్టర్ తో రవితేజ సినిమా ?



మూవీ న్యూస్,10 ఫిబ్రవరి(పబ్లిక్ న్యూస్):ప్రస్తుతం 'మాస్ జాతర' షూటింగ్లో బిజీగా ఉన్నారు రవితేజ. కథానాయికగా శ్రీలీల నటిస్తున్న ఈ చిత్రం ద్వారా రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాణం తుదిదశకు చేరుకుంది. సినిమాను మేలో విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఇదిలావుంటే.. రవితేజ చేయబోయే సినిమాల లిస్టో ఓ ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ వచ్చి చేరినట్టు తెలుస్తున్నది. రామ్తో 'నేను శైలజ', సాయిదుర్గతేజ్ తో 'చిత్రలహరి' చిత్రాలను తెరకెక్కించి, విజయాలను అందుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటించనున్నారట. ఇటీవలే రవితేజకు కిషోర్ ఓ ఆసక్తికరమైన కథను వినిపించారట. రవితేజకు కూడా ఆ కథ బాగా నచ్చిందని తెలుస్తున్నది. ఈ వేసవి నుంచే ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లనున్నట్టు ఫిల్మ్ వర్గాల టాక్. ఈ సినిమాను నిర్మించే నిర్మాణ సంస్థ, ఇతర వివరాలు తెలియాల్సివుంది.

# సాయి పల్లవి ట్యాలెంట్ చూస్తే ఆశ్చర్యమేస్తోంది



మూవీ న్యూస్,10 ఫిబ్రవరి(పబ్లిక్ న్యూస్):లవ్ స్టోరీ తర్వాత నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన మరో చిత్రం తండేల్. చందూ మొండేటి తెరకెక్కించిన ఈ ప్రేమకథా చిత్రం ఫిబ్రవరి 07న థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే ఈ మూవీకి పాజిటివ్ టాక్ వచ్చింది. నాగ చైతన్య కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ సొంతం చేసుకుంది. ఇప్పటివరకు (మూడు రోజులకు గానూ) తండేల్ మూవీ రూ. 62 కోట్ల వసూళ్లు సాధించినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. కాగా తండేల్ గ్రాండ్ సక్సెస్ తో అక్కినేని అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ నేపథ్యంలోనే హీరో అక్కినేని నాగార్జున తండేల్ సక్సెస్ పై స్పందించారు. తన కొడుకు చైతూ విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రశంసలతో ముంచెత్తాడు.

ప్రియమైన చైతూ.. నా కొడుకుగా నిన్ను చూసి గర్వపడుతున్నా. తండేల్ ఒక సినిమా మాత్రమే కాదు. ఇది నీ ఎనలేని అభిరుచికి, నీ కృషికి, పెద్ద కలలు కనే ధైర్యానికి నిదర్శనం. అక్కినేని అభిమానులందరూ ఓ కుటుంబంలా మాకు అండగా నిలిచారు. తండేల్ విజయం మనందరిదీ. మీ అంతులేని ప్రేమాభిమానాలు, మద్దతుకు ధన్యవాదాలు. అల్లుఅరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు. సాయిపల్లవి అద్భుతమైన టాలెంట్ నన్ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ క్షణాలను మరిచిపోలేని విధంగా చేసిన డైరెక్టర్ చందూమొండేటి, రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, అద్భుతమైన తండేల్ బృందానికి అభినందనలు' అని ట్వీట్ చేశాడు నాగార్జున.

# మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం



మూవీ న్యూస్,10 ఫిబ్రవరి(పబ్లిక్ న్యూస్): తాజాగా నటి కరీనా ఇన్స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్అలీఖాన్పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది.

'ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com